


manisakshiteluguduliy@gmail.com

# మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham



విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971



సంపుటి 03 , సంచిక : 26 : ఆదివారం , 11 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్


## హైదరాబాద్ హైస్పీడ్ రైల్..
## భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన



**భూసేకరణకు రాష్ట్రాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వెల్లడి**

**ప్రస్తుతం జరుగుతున్న భూసేకరణ చట్టవిరుద్ధమని స్పష్టీకరణ**

**కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి భేటీ అనంతరం ప్రకటన**

**ప్రస్తుతం కేవలం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని వెల్లడి**

హైదరాబాద్ కేంద్రంగా నిర్మించ తలపెట్టిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదని స్పష్టం చేసింది. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో ఎవరైనా భూసేకరణకు పాల్పడితే అది చట్టవిరుద్ధం అవుతుందని స్పష్టం చేసింది.

కంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–పుణె హైస్పీడ్ రైల్ కారిడార్ల




**పట్టభద్రుల మద్దతు కూడగట్టండి.. కాంగ్రెస్ శ్రేణులకు పొంగులేటి పిలుపు**

**ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహాలను ముమ్మరం చేసింది. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.**

ఖమ్మం, అక్టోబర్ 10: జిల్లాలో ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని.. ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు పొందేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఓటరుకు వివరించాలని పార్టీ నాయకులు.. కార్యకర్తలకు సూచించారు.ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమం విషయంలో రాజీపడటం లేదని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను రూ.9 వేల కోట్లతో చెల్లించామని వెల్లడించారు. ఉద్యోగ నియామకాలు.. ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను పట్టభద్రులకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఇల్లెందు ఎమ్మెల్యే కనకయ్య, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల

## నిరసనలో పాల్గొన్న మమత, కేజ్రీవాల్..
## అదుపులోకి తీసుకున్న పోలీసులు..

**జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన ఆందోళనకు మద్దతుగా వెళ్లిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు**



ఇంటర్నెట్ డెస్క్: దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (జజీ) చేపట్టిన ఆందోళనకు మద్దతుగా వెళ్లిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు ఢిల్లీలోని సౌత్ అవెన్యూ ప్రాంతంలో మమతా బెనర్జీతో పాటు తృణమూల్

## 'ప్రభుత్వానికి భయం పట్టుకుంది'..
## ఢిల్లీ అరెస్టులపై ప్రియాంకా గాంధీ ఫైర్

- ఢిల్లీలో ఆంక్షలు విధించడంపై కాంగ్రెస్ అభ్యంతరం
- యువత నిరసన హక్కును అడ్డుకుంటున్నారని ఆరోపణ
- మోదీ, అమిత్ షాలపై ప్రియాంకా విమర్శలు
- ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలన్న జైరాం రమేశ్
- ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని కాంగ్రెస్ డిమాండ్



ఢిల్లీలో నిరసన తెలిపేందుకు వచ్చిన యువతను అదుపులోకి తీసుకోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే నిరసనలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నవారు దేశద్రోహానికి పాల్పడుతున్నట్లేనని వ్యాఖ్యానించారు.ఢిల్లీలో సీజేపీ చేపట్టిన ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ) వ్యతిరేక నిరసనపై పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో యువతను అదుపులోకి తీసుకోవడంపై ప్రియాంకా గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించారు. గతంలో 254 మంది ఎంపీలను ఇబ్బందులకు గురిచేసి, అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నిరసనకారులపైనా అదే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.దేశ రాజధానిని దిగ్బంధించి, రైళ్లు, మెట్రో సేవలను అడ్డుకుని, ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి, అడుగడుగునా తనిఖీలు చేపడుతున్నారని ప్రియాంక ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును వినియోగించుకుంటున్న యువతపై దాడులు చేసి అదుపులోకి తీసుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల సంఘం సహకారంతో ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం లేదని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో నియంతృత్వ

## 'ఎంత మంది పోలీసులనైనా మోహరించుకోండి'..
## ప్రధాని మోదీకి రాహుల్ సవాల్!

**ప్రధాని మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరిన రాహుల్ గాంధీ**

**అరెస్టులకు, నిర్బంధాలకు భయపడబోమని స్పష్టీకరణ**

**మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్ చీఫ్‌ల లక్షణం పిరికితనం అని వ్యాఖ్య**

**సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విపక్షాల నిరసనల నేపథ్యంలో వ్యాఖ్యలు**

**రాజ్యాంగాన్ని కాపాడటమే తమ లక్ష్యమని వెల్లడి**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. ప్రభుత్వం ఎంతమంది పోలీసులనైనా మోహరించుకోవచ్చని, నేతలను, యువతను అరెస్టు చేసుకోవచ్చని, కానీ ప్రతిపక్షాల పోరాటం మాత్రం ఆగదని శనివారం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక



## 'ప్రభుత్వానికి భయం పట్టుకుంది'.. ఢిల్లీ అరెస్టులపై ప్రియాంకా గాంధీ ఫైర్

ఢిల్లీలో నిరసన తెలిపేందుకు వచ్చిన యువతను అదుపులోకి తీసుకోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే నిరసనలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నవారు దేశద్రోహానికి పాల్పడుతున్నట్లేనని వ్యాఖ్యానించారు.ఢిల్లీలో సీజేపీ చేపట్టిన ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ) వ్యతిరేక నిరసనపై పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో యువతను అదుపులోకి తీసుకోవడంపై ప్రియాంకా గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించారు. గతంలో 254 మంది ఎంపీలను ఇబ్బందులకు గురిచేసి, అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నిరసనకారులపైనా అదే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.దేశ రాజధానిని దిగ్బంధించి, రైళ్లు, మెట్రో సేవలను అడ్డుకుని, ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి, అడుగడుగునా తనిఖీలు చేపడుతున్నారని ప్రియాంక ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును వినియోగించుకుంటున్న యువతపై దాడులు చేసి అదుపులోకి తీసుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల సంఘం సహకారంతో ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం లేదని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో నియంతృత్వ పాలన సాగుతోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా ఈ ఘటనలపై స్పందించారు. ఢిల్లీని కోటలా మార్చేశారని, శాంతియుతంగా నిరసన తెలిపే యువతను చూసి ప్రభుత్వం ఆందోళన చెందుతోందని అన్నారు. రాజ్యాంగంలోని 326వ అధికరణం కల్పించిన ఓటు హక్కును బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. దాదాపు 14 కోట్ల మంది భారతీయుల ఓటు హక్కులు ఇప్పటికే తొలగించారని ఆరోపిస్తూ, ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే ఈ ప్రక్రియను రద్దు చేయాలని పేర్కొన్నారు.

## నిరసనలో పాల్గొన్న మమత, కేజ్రీవాల్.. అదుపులోకి తీసుకున్న పోలీసులు..

జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన ఆందోళనకు మద్దతుగా వెళ్లిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

ఇంటర్నెట్ డెస్క్: దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (జజీూ) చేపట్టిన ఆందోళనకు మద్దతుగా వెళ్లిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

ఢిల్లీలోని సౌత్ అవెన్యూ ప్రాంతంలో మమతా బెనర్జీతో పాటు తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు ఎంపీలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని బస్సులో తరలించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ నోటికి బ్యాండేజ్ అంటించుకుని నిరసన తెలిపారు. పోలీసులు తమను బస్సులో తరలిస్తున్న సమయంలో మమతా బెనర్జీ వీడియో సందేశం విడుదల చేశారు. ప్రభుత్వం తమతో అనుచితంగా వ్యవహరిస్తోందని ఆమె ఆరోపించారు. ప్రజల గొంతుకను బలోపేతం చేసేందుకు ఇండియా కూటమి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు (జజీూ ణవశ్రీవ్ఙఱ జూతీశీవర్).ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసం చుట్టూ ఉదయం నుంచే పోలీసులు మోహరించారు (జ్ఝీత్ఝుతీ మ్ఝీత్ఝుతీ జూతీశీవర్). నిరసనలో పాల్గొనేందుకు బయటకు వచ్చినప్పుడు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఇక, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను అరెస్ట్ చేసి ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియానికి తరలించినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సీజేపీ నిరసనకు పిలుపునిచ్చింది. ఈ నిరసనకు పలు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాయి.

## పట్టభద్రుల మద్దతు కూడగట్టండి.. కాంగ్రెస్ శ్రేణులకు పొంగులేటి పిలుపు

ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహాలను ముమ్మరం చేసింది. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఖమ్మం, అక్టోబర్ 10: జిల్లాలో ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని.. ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు పొందేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఓటరుకు వివరించాలని పార్టీ నాయకులు.. కార్యకర్తలకు సూచించారు.ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమం విషయంలో రాజీపడటం లేదని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను రూ.9 వేల కోట్లతో చెల్లించామని వెల్లడించారు. ఉద్యోగ నియామకాలు.. ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను పట్టభద్రులకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఇల్లెందు ఎమ్మెల్యే కనకయ్య, గిద్దంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఖాదర్ బాబా, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ హైస్పీడ్ రైల్.. భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన

భూసేకరణకు రాష్ట్రాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వెల్లడి ప్రస్తుతం జరుగుతున్న భూసేకరణ చట్టవిరుద్ధమని స్పష్టీకరణ కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి భేటీ అనంతరం ప్రకటనప్రస్తుతం కేవలం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని వెల్లడి హైదరాబాద్ కేంద్రంగా నిర్మించ తలపెట్టిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదని స్పష్టం చేసింది. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో ఎవరైనా భూసేకరణకు పాల్పడితే అది చట్టవిరుద్ధం అవుతుందని స్పష్టం చేసింది.

కంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-పుణె హైస్పీడ్ రైల్ కారిడార్ల పురోగతిపై చర్చించారు. సమావేశం అనంతరం ఈ వివరాలను కిషన్ రెడ్డి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు."రైల్వే మంత్రి స్పష్టం చేసిన దాని ప్రకారం.. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి భూసేకరణ అభ్యర్థనలు పంపలేదు. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో జరుగుతున్న ఏ భూసేకరణ అయినా చట్టవిరుద్ధం" అని కిషన్ రెడ్డి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఖరారైన తర్వాతే ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో, రైతులతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రైల్ కారిడార్లతో పాటు ఇతర ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం చేసిన ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ భూసేకరణ ప్రయత్నాలను కొందరు రైతులు వ్యతిరేకిస్తున్న తరుణంలో ఈ స్పష్టత రావడం గమనార్హం.మరోవైపు కిషన్ రెడ్డితో జరిగిన సమావేశంపై దక్షిణ మధ్య రైల్వే కూడా స్పందించింది. హైదరాబాద్‌ను మూడు ప్రధాన నగరాలతో అనుసంధానించే హైస్పీడ్ రైల్ కనెక్టివిటీకి సంబంధించిన ప్రతిపాదిత అలైన్‌మెంట్‌పై ఇరువురు మంత్రుల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయని సోషల్ మీడియాలో పేర్కొంది.ఇదిలా ఉండగా, భారతీయ రైల్వేలు 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను జూలై వరకు బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 1.14 లక్షల కోట్లకు పైగా మూలధన వ్యయం చేసినట్లు ప్రభుత్వం గతంలో వెల్లడించింది. అలాగే, దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన 'కవచ్' ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ఏటీపీ) వ్యవస్థను 2,633 రూట్ కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసినట్లు రైల్వే మంత్రి లోక్‌సభలో తెలిపారు.

## 'ఎంత మంది పోలీసులనైనా మోహరించుకోండి'.. ప్రధాని మోదీకి రాహుల్ సవాల్!

ఎలక్టోరల్ రోల్స్ ప్రత్యేక సవరణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టాలని నిర్ణయించాయి. అయితే, శాంతిభద్రతల కారణాలను చూపుతూ ఢిల్లీ పోలీసులు ఈ ప్రదర్శనకు అనుమతి నిరాకరించారు. నిరసన స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నించిన పలువురిని అదుపులోకి తీసుకుని, భారీగా పోలీసులను మోహరించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ పై వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఎన్నికల అంశాలపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు సాగిస్తున్న పోరాటంలో భాగంగానే రాహుల్ ఈ ప్రకటన చేశారు.ఎలక్టోరల్ రోల్స్ ప్రత్యేక సవరణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టాలని నిర్ణయించాయి. అయితే, శాంతిభద్రతల కారణాలను చూపుతూ ఢిల్లీ పోలీసులు ఈ ప్రదర్శనకు అనుమతి నిరాకరించారు.

## సింగరేణి కార్మికుల చెమట చుక్కలకు వచ్చిన లాభాలేవి..?

### నేడు సిఐటియు ఆధ్వర్యంలో కోల్ బెల్ట్ రహదారులపై నిరసన....

మందమర్రి, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 11:

సింగరేణి కార్మికులు ప్రకృతి విరుద్ధంగా విధులు నిర్వహించగా, కార్మికుల చెమట చుక్కలకు వచ్చిన లాభాలు ఏవి అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్ సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నించారు. శనివారం ఏరియాలోని కేకే 5 గనిపై ఆయన కార్మికులను కలుసుకొని మాట్లాడుతూ, గత 2 సంవత్సరాలలో సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల నుండి 6000 కోట్లకు పైగా పక్కకు పెట్టినప్పటికీ కార్మికులకు సరైన బూట్లు, బిట్లు, పనిముట్లు సమయానికి ఇవ్వలేని స్థితికి యాజమాన్యం చేరిందని, సంస్థకు లాభాలు వచ్చాయో లేదో ఆర్థిక పరిస్థితి ఏమిటో అని కార్మికులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో భరోసా కల్పించాల్సిన యాజమాన్యం, ప్రభుత్వాలు స్పందించనందున ఆదివారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని ఏరియాలలో కోల్ బెల్ట్ రహదారులపై నిరసన కార్యక్రమాలు చేయనున్నామని తెలిపారు .ఈ కార్యక్రమాల్లో కార్మికులు స్వచ్ఛందంగా తరలివచ్చి, తమ నిరసనను తెలియజేయాలని కోరారు. ఇప్పటికే అన్ని యూనియన్లు విడివిడిగా వినతి పత్రాలు ఇవ్వడం, ప్లకార్డులతో నిరసనలు తెలియజేస్తున్న యాజమాన్యం పట్టించుకోవడంలేదని, యాజమాన్యం ఈ నిరసనలను, ఆందోళనలను ప్రోత్సహిస్తున్నట్లుగా అనిపిస్తున్నదని అనుమానం వ్యక్తం చేశారు. ఇలాంటి వైఖరి వల్ల పారిశ్రామిక సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం బొగ్గు సరఫరా కోసం రివ్యూ నిర్వహించడమే తప్ప కార్మిక సమస్యలపై స్పందించడం లేదని ఆరోపించారు. కార్మికుల సొంతింటి కలపై సైతం ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ ఏదైనా ఉత్తర్వులు ఇచ్చినప్పుడు తమ గొప్పతనమంటూ చెప్పే యూనియన్లు సైతం లాభాలు ఎప్పుడు వస్తాయో చెప్పడానికి వెనుకడుగు వేస్తున్నారని విమర్శించారు. సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఇంతలా ఉండకూడదని, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని, సంస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక సమస్యలపై ఏ యూనియన్ పిలుపునిచ్చిన కార్మికులందరూ యూనియన్లకు అతీతంగా మద్దతు తెలిపి, యూనియన్ పోరాటాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి బద్రి ఆదర్శ్, నాయకులు దొండ నవీన్, రాజు, రాంబాబు, ప్రశాంత్, సోషల్ మీడియా ఇంచార్జ్ కలవల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి అండర్-17 ఫుట్ బాల్ పోటీలకు పట్టణ విద్యార్థి ఎంపిక...

మందమర్రి, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 11:



తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) ఫుట్ బాల్ పోటీలకు పట్టణానికి చెందిన విద్యార్థి ఎంపికయ్యాడు. పట్టణంలోని హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి ఎస్కె షాహాబాజ్ అక్టోబర్ 12 నుంచి హైదరాబాద్ లో జరగనున్న రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో పాల్గొననున్నట్లు పాఠశాల డైరెక్టర్ రాంవేణు శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించి, జాతీయ స్థాయికి ఎంపికై పట్టణానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గుణవతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో దశమ వర్ష దుర్గశరన్నవరాత్రోత్సవాలకు ఏర్పాట్ల కు ముస్తాబయిన మండపం....

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 11:





జిల్లా కేంద్రంలోని అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో దశమ వర్ష దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. రేపు ఆదివారం ఉదయం 8 గంటలకు అంగరంగ వైభవంగా ఊరేగింపుగా బైపాస్ దేవిశ్రీ గార్డెన్ నుండి ప్రారంభమై పుర విధులు గుండా జంబిగద్దే ,అంబేద్కర్ సర్కిల్, టవర్ సర్కిల్, రాంబజార్, కృష్ణా నగర్ , అష్టలక్ష్మి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారు మండపానికి చేరుతుంది. గత 9 సంవత్సరాల నుండి ఆలయంలో అమ్మవారిని సంపూర్ణాంగా మట్టితో తయారు చేసిన అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి అమ్మవారి మహా కలశ స్థాపన, దీక్షలు అంకురార్పణతో మొదలై ప్రతిరోజు ఒకరూపంతో,అలంకరణ తో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నట్లు కనకదుర్గ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు.

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక



# జీవో నెంబర్ 16 రద్దు చేయాలి.బిజెపి రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్.....

జగిత్యాల/పెగడపెల్లి: (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 11:

పండుగలకు ప్రత్యేక సందర్భాలలో యాభై శాతం బస్సు చార్జీలను పెంచుకునే విధంగా టి జి ఎస్ ఆర్ టి సి కి అధికారం ఇచ్చిన జీవో నెంబర్ 16ను వెంటనే రద్దు చేయాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెల రోజుల క్రితం రాఖీ పౌర్ణమి సందర్భంగా స్పెషల్ బస్సుల పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రజా రవాణాను వినియోగించుకునే ప్రయాణికులపై పెను భారం మోపిందని మళ్లీ ఇప్పుడు దసరా పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని దసరాకు పది రోజుల ముందు నుండి ప్రయాణికుల దగ్గర యాభై శాతం అదనపు బస్సు చార్జీలు వసూలు చేయడం దారుణమని అన్నారు. ముస్లింలు మక్కాకు పోవడానికి క్రైస్తవులకు బెత్లెహోం పోవడానికి విమానా ప్రయాణ చార్జీల్లో కోట్ల రూపాయలు రాయితీ ఇస్తున్న ప్రభుత్వం హిందువుల పండుగలకు మాత్రం ప్రత్యేకం పేరుతో ప్రయాణికులను నిలువు దోపిడీ చేస్తుందని సెక్యులరిజం అంటే ఇదేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో వరుసగా హిందూ దేవాలయాలపై దాడులు జరిగితే నోరు తెరవని ప్రభుత్వం హిందువుల ఆలయాల నుండి హిందువుల పండుగల ద్వారా వచ్చే ఆదాయం కోసం మాత్రం వెంపర్లాడుతుందని అన్నారు. గతంలోబతుకమ్మ పండుగకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ చీరలు పంపిణీ జరిగిందని కానీ ప్రస్తుత ప్రభుత్వం కేవలం మహిళా సంఘ సభ్యులకు మాత్రమే పంపిణీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రంజాన్ కు ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం జరిపిన కుల గణనలో తెలంగాణ రాష్ట్రంలో ఒక్క క్రైస్తవ కుటుంబం లేదని కులగనన్న లెక్కలు చెప్తుంటే క్రిస్మస్ కు క్రైస్తవులకు బహుమతిగా కిట్లు పంపిణీ ఎందుకు చేస్తున్నారని కొత్త చర్చిల నిర్మాణానికి అనుమతులు ఎందుకు ఇస్తూ నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. హిందువులకు హిందు పండుగలకు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. హిందూ మహిళలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమే చేసిన పెద్ద నేరమా అని ఎద్దేవా చేశారు. ఎలాంటి షరతులు లేకుండా తెలంగాణలో ని 18



సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ చీరల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు

# ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే అంగన్‌వాడీలకు దసరా సెలవులు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు

## - ఏం. సాయిశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలు

జగిత్యాల/కోరుట్ల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 11:

తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు దసరా సెలవులు మంజూరు చేస్తూ రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఏఐటీయూసీఅనుబంధ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం. సాయి ఈశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు దసరా సెలవులు మంజూరు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ అంగన్‌వాడీ యూనియన్ నిరంతరం చేసిన పోరాటాలు, విజ్ఞప్తులు, ఉద్యమాల ఫలితంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఎం. సాయి ఈశ్వరి పేర్కొన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఎప్పటికప్పుడు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూ, వారి హక్కుల సాధనకు కృషి చేస్తోందని తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2026 అక్టోబర్ 10 నుంచి అక్టోబర్ 21 వరకు మొత్తం 12 రోజుల పాటు దసరా సెలవులు మంజూరు చేశారని, ఈ కాలంలో లబ్ధిదారులకు వేడి వంట భోజనానికి బదులుగా టేక్ హోమ్ రేషన్ (ఏ౯=) అందించాలని ఆదేశించినట్లు వివరించారు. అక్టోబర్ 22 నుంచి అంగన్‌వాడీ కేంద్రాలు యథావిధిగా తిరిగి పనిచేయనున్నాయని తెలిపారు.అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం స్వాగతించదగినదని, అయితే ఉద్యోగుల ఇతర పెండింగ్ సమస్యలను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని ఆమె కోరారుజె కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.



# మెడికల్ కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ.

## విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి.. త్వరలోనే మౌలిక వసతులు కల్పిస్తామని హామీ....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 11:

జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్మాణ పనులు, మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.గత రెండు రోజుల క్రితం కళాశాల నిర్మాణ పనులు, మౌలిక వసతులు సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులతో ఫోన్‌లో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ క్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి (=ఽదీ), వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి విద్యార్థుల సమస్యలను తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రులు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి మెడికల్ కళాశాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.విద్యార్థులతో ఫోన్‌లో మాట్లాడిన సందర్భంగా స్వయంగా కళాశాలకు వచ్చి



వారితో సమావేశమై సమస్యలను తెలుసుకుంటానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను, కళాశాలలో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని, వారి సమస్యలను సంబంధిత మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.




# నూతన పెన్షన్ దరఖాస్తులపై ఇంటింటి క్షేత్రస్థాయి అధికారుల తనిఖీలు...

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 11

:

మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతన పెన్షన్ దరఖాస్తుల పరిశీలనలో భాగంగా, డీఆర్‌డీఓ ఏ. రఘువరన్ మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అధికారులు ఇంటింటికీ వెళ్లి క్షేత్రస్థాయి వెరిఫికేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి, వారి వివరాలు, అర్హతలు సంబంధిత సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, పెన్షన్ పథకాల అమలులో పారదర్శకతను పాటించేలా ఈ తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, ఫీల్డ్ వెరిఫికేషన్ అధికారులు పాల్గొని తమకు కేటాయించిన ప్రాంతాల్లో దరఖాస్తుదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా, దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



# ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు...

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 11:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో కృష్ణానగర్, శివవీధి, విద్యానగర్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పాల్గొని మొదటగా అమ్మవారి విగ్రహానికి పూలమాల వేసి బతుకమ్మలకు జ్యోతి వెలిగించి అట్టహాసంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.విద్యార్థినులు, అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు.



అనంతరం బతుకమ్మల చుట్టూ సంప్రదాయ ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమం ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ కళాశాలల పాఠశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.




# కోరుట్ల ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఎస్ ఆర్ ఎస్ పి. నుంచి నీటి విడుదలకు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు...

మెట్ పల్లి (మణి సాక్షి) అక్టోబర్ 11

కోరుట్ల నియోజకవర్గంతో పాటు జగిత్యాల జిల్లా రైతులు తమ పంటలకు సాగునీరు విడుదల చేయాలని పలుమార్లు ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల కి విజ్ఞప్తి చేశారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎస్ ఆర్ ఎస్ పి. నుంచి పంటలకు సాగునీరు విడుదల చేయాలని కోరారు.ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన మంత్రి, ఇరిగేషన్ ఈ ఎన్ సి. కి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల ఇరిగేషన్ శాఖ ఈ ఎన్ సి. రమేష్ కి మాట్లాడి త్వరితగతిన నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని తెలిపినారు.



# క్యాతనపల్లి మున్సిపల్ కార్మికుల నిరసనసూపర్వైజర్ వేధింపులపై ఆందోళన....

మంచిర్యాల,(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 11:

జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో సూపర్వైజర్ శ్రీనివాస్ వేధింపులకు నిరసనగా మున్సిపల్ కార్మికులు శనివారం విధులను బహిష్కరించారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, శ్రీనివాస్ ఉంటే విధులకు వెళ్లమని కార్మికులు తేల్చి చెప్పారు. సూపర్వైజర్ అసభ్య పదజాలంతో దూషిస్తున్నాడని, దురుసుగా ప్రవర్తిస్తున్నాడని సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్ కు వినతి పత్రం ఇచ్చినా పరిష్కారం కాలేదని ఆరోపించారు. విధులకు దూరంగా ఉన్న కార్మికుల వద్దకు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ వచ్చి మాట్లాడుతూ, సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో కార్మికులు తిరిగి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి, కాసార్ల రాజలింగు లు మాట్లాడుతూ, కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న సూపర్వైజర్ ను మార్చి, వేరే వ్యక్తిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్ష కార్యదర్శులు మహేందర్, రమేష్, కార్మికులు పాల్గొన్నారు.



# చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తొలగించాలి

## కాంగ్రెస్ సేవాదళ్ "లక్ష పోస్ట్ కార్డు ఉద్యమం" అభినందనీయంలి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 11:



కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ ముకేష్ ఖన్నా ఆధ్వర్యంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కమీషనర్ జ్ఞానేష్ కుమార్ ను పదవి నుండి తొలగించాలని చేపట్టిన "లక్ష పోస్ట్ కార్డు ఉద్యమం" అభినందనీయమని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం మంత్రి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, డీసీసీ అధ్యక్షులు గాజాంగి నందయ్యాలతో కలిసిముఖేష్ ఖన్నా చేపట్టిన జగిత్యాలలో లక్ష పోస్ట్ కార్డు ఉద్యమన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...భారత రాష్ట్రపతికి లక్ష పోస్ట్ కార్డులను పంపించే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.
కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానాన్ని అమలు చేస్తున్న కేంద్ర ముఖ్య ఎన్నికల కమిషనర్ కమీషనర్ జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తోందని, బీజేపీ నాయకులు ఇప్పటికైనా కళ్లు తెరవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా ముఖేష్ ఖన్నా ను మంత్రి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు అభినందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అదువాల జ్యోతి లక్ష్మణ్, పీసీసీ సభ్యులు గిరి నాగభూషణం, ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రావు, రాయికల్ ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు,బాల ముకుందం,మైనారిటీ నాయకులు మన్సూర్ అలీ, ముజీబ్ భాయి, కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు రాజేందర్, జిల్లా కార్యదర్శి భూషణం, మండల కార్యదర్శి రవి, ఉష, కోళ్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక గర్జన సభను విజయవంతం చేయండి....

మందమర్రి, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 11:

గోదావరిఖనిలో అక్టోబర్ 14న నిర్వహించి సింగరేణి కార్మిక గర్జన భారీ బహిరంగ సభకు సింగరేణి కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని కార్యాలయంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేడిపల్లి సంపత్ మాట్లాడుతూ, సింగరేణి కార్మిక గర్జన భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. గోదావరిఖని సభకు పట్టణం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, టిబిజికేఎస్ యూనియన్ నాయకులు, సింగరేణి కార్మికులు, యువ నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా జరిగే ఈ సభను ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు ఎండీ అబ్బాస్, బత్తుల శ్రీనివాస్, కొంగల తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేష్, బర్ల సదానందం, బుపెల్లి కనకయ్య, కనకం రవి, పల్లె నర్సింగ్, మేడిపల్లి మల్లేష్, దాసరి రాజనర్సు, శంకర్, పూసల ఓదెలు, మొగురం శ్రీనివాస్, రవి వర్మ, రమేష్, తోగరి వెంకటేష్, మటన్ శేఖర్, వోద్దాం సాగర్, నరహరి, రమేష్, యువ నాయకులు బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, ఎండీ ముస్తఫా, సీపెల్లి సాగర్, రామ్ సురేష్, అందే శ్రీకాంత్, సంగర్తి సంతోష్, ముల్కల రమేష్, తోట వేణు, శనిగారపు అరుణ్ లు పాల్గొన్నారు.



# బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి....

మంచిర్యాల, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్11:



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల తెలంగాణ తల్లి విగ్రహానికి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా బిసి ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేయాలని, బీసీ ల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ ఎత్తివేయాలన్నారు. కేంద్రంలో బీసీల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు పదోన్నతిలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. కేంద్రంలో రెండు లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ లలో రోస్టర్ విధానాన్ని అమలు చేసి ఎస్సీ, ఎస్టీ లాగే బ్యాక్ లాగ్ పోస్టులు వర్తింపజేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని, జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను అమలు చేయాలని, బీపీ మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మంచర్ల సదానందం, శాఖపురం భీమ్ సేన్, వేముల కిరణ్, గులాం హుస్సేన్, కొట్టే నటేశ్వర్, చలమల అంజయ్య, కీర్తి రవి, ఎండి లతీఫ్ లు పాల్గొన్నారు.



# గ్రీన్ వుడ్ సిబిఎస్ఈ పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలు...

మందమర్రి, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 11:

మండలంలోని తిమ్మాపూర్ లో గల గ్రీన్ వుడ్ సిబిఎస్ఈ పాఠశాలలో శుక్రవారం ముందస్తు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ భరద్వాజ నాయుడు మాట్లాడుతూ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. దేవీ నవరాత్రులు, విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమని తెలిపారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మను కొలిచారు. అనంతరం పాఠశాల ఆవరణలో రావణాసురుడి భారీ ప్రతిమను దహనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆకర్ష్ నాయుడు, ఏజిఎం పవన్ కుమార్, ప్రిన్సిపాల్ చంద్రమోహన్ లు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ క్రిస్టినా, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఏవో ఖుద్దూస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.








# ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయుసి ఘన విజయం

## అభినందనలు తెలిపిన సింగరేణి వర్కర్స్ యూనియన్...

మందమర్రి, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 11:




అక్టోబర్ 9న జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆరు డిపోలకు ఆరు డిపోల్లోనూ ఏఐటీయూసీ యూనియన్ ఘన విజయం సాధించిందని, ఘన విజయం సాధించిన ఏఐటియుసి కి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) తరపున అభినందనలు తెలుపుతున్నామని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాధుని సుదర్శన్ లు శనివారం ప్రకటనలో తెలిపారు. టిజిఎస్ఆర్టిసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి కీ తిరుగులేని మెజార్టీని అందించిన ఆర్టీసీ ఉద్యోగులకు విప్లవ జేజేలు తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ ను ఆర్టీసీ ఉద్యోగులు మట్టి కురిపించారన్నారు. రాష్ట్ర స్థాయిలోనూ భారీ మెజారిటీతో ఎంప్లాయిస్ యూనియన్ ను గెలిపించడం ద్వారా కార్మికులు తమ సంఘటిత శక్తిని మరోసారి చాటారు. ఈ ఎన్నికల్లో ఏఐటీయూసీ ను ఓడించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు, మంత్రులు, ఎంపీ లు, ఎమ్మెల్యే లు ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, చీరలు, షర్టులు, మందు, విందులు, ఓటుకు నోట్లు పంచినా కార్మికులు వాటిని పట్టించుకోలేదని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, పెండింగ్ లో ఉన్న డీఏ లు, పే కమిషన్, రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిల చెల్లింపు, కొత్త రిక్రూట్మెంట్, పని భారం తగ్గింపు తదితర డిమాండ్ల సాధనకు ఎంప్లాయిస్ యూనియన్ కట్టుబడి ఉందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు, కఠోర దీక్షతో యూనియన్ ను గెలిపించిన నాయకులకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని, వారి పోరాటాలకు ఏఐటియుసి సింగరేణి విభాగం సంఘీభావంతో పాటు ఆర్థిక, హార్దిక సహకారం అందిస్తుందని ప్రకటించారు